
www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 17 అక్టోబర్ 2023

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





బాల్య వివాహాలను అరికట్టాలి

ప్రజాశక్తి -నెల్లూరు :ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలను అరికట్టేందుకు తమ వంతు కృషి చేయాలని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీంద్ర పిలుపునిచ్చారు. సోమవారం మెప్మా, ఐసిడిఎస్, చైతన్య జ్యోతి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని వి ఆర్ సి కూడలి నుంచి గాంధీ బొమ్మ వరకు బాల్య వివాహాల రహిత భారతదేశం కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆడపిల్ల చదువు.... దేశానికి వెలుగు, బాల్య వివాహాలు వద్దు... వయసు నిండిన వివాహాలు ముద్దు అంటూ నినాదాలతో ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీంద్ర మాట్లాడారు. అనంతరం బాల్య వివాహం నిర్మూలనకు ప్రతిజ్ఞ చేయించారు. ఐసిడిఎస్ పీడీ హేనా సుజన్, బాలల సంరక్షణ అధికారులు సురేష్, సమత, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు శ్రీనివాసరావు, మణెమ్మ, మెప్మా మహిళలు, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాలీ ప్రారంభిస్తున్న దృశ్యం


పేదల భూముల్లో రాజకీయ గద్దలు..!

అసైన్డ్‌మెంట్‌లో తికమకలు - కమిటీలు రద్దు..అధికారులు, నేతలదే నిర్ణయం

పేదల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వాలు అసైన్డ్‌మెంట్ భూములు పంపిణీ చేశారు. గతంలో నియోజకవర్గ స్థాయిలో ఎంఎల్ఎలు చైర్మన్‌లుగా అసైన్డ్‌మెంట్ కమిటీలు ఉండేవి. గ్రామాల పరిధిలోని ప్రభుత్వ భూములను నిరుపేదలు సాగుచేసుకోడానికి భూములిచ్చారు. జిల్లాలో సుమారు 60 వేల ఎకరాల వరకు అసైన్డ్ భూములు పేదలిచ్చినట్లు సమాచారం. పేదల ఆర్థిక అవసరాలను ఉపయోగించుకొని, బెదిరించి, గ్రామాల్లోని పెత్తందార్లు, రాజకీయపార్టీ నేతలు 80 శాతం భూములు కాజేసినట్లు తెలుస్తోంది. జిల్లాలో రాజకీయ కుటుంబాల వద్దే వేలాది ఎకరాలు ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం సర్వే నిర్వహించి భూములు పంపిణీ చేయడానికి సిద్ధమైంది.గ్రామాల్లో ఎక్కడా ఆ భూముల ఆనవాళ్లు కనిపించడం లేదు. అప్పట్లో ఉన్న అసైన్డ్‌మెంట్ కమిటీలు రద్దు చేసి, ప్రజా ప్రతినిధులు, అధికారులు భూములు ఇష్టాను సారంగా పంపిణీ చేస్తున్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

పేదలకు ప్రభుత్వ భూములు పంపిణీ చేసి, సాగుచేసుకోవడం వల్ల ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తారనే ఎన్నో ఏళ్లుగా భూములు పంపిణీ చేశారు. ఎస్ఆర్ శంకరన్‌తోపాటు అంతకు ముందు దళితులు, గిరిజనులకు 2 సెంట్ల నుంచి 5 ఎకరాల వరకు భూమి స్వాభాన్ని బట్టి పంపిణీ చేశారు. ప్రభుత్వ పెద్దలు తూతూ మంత్రంగా కొండలు, గుట్టలు, పంపిణీ చేశారు. నిరుపేదలు కావడంతో చదును చేసుకోడానికి అవకాశాలుండేవి కాదు. ఉదయగిరి, కావలి, గూడూరు, రాపూరు, వెంకటగిరితోపాటు జిల్లా వ్యాపితంగా ప్రభుత్వ భూములు పంపిణీ చేసింది. ఎన్నో ఏళ్లుగా సాగుచేయడానికి అవకాశాలు లేకపోవడంతో బీడు భూములుగా మిగిలిపోయాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే భూస్వాములు ఆ భూములను అప్పట్లో వందల రూపాయలకే తమ పేర్లపై రాయించుకున్నారు. గూడూరు డివిజన్‌లోని చిల్లకూరు మండలంలో సిలికా భూముల్లో అసైన్డ్‌మెంట్ భూములున్నాయి. ఇక్కడ వేలాది ఎకరాలు ఇప్పుడు పేదల చేతుల్లో లేవు. బడా వ్యాపారులు గద్దల్లా దిగమింగారు. వారికి పదో, పరకో చేతిలో పెట్టి భూములు మొత్తం పెద్దల చేతుల్లో పెట్టుకున్నారు. ఇప్పుడు ఇక్కడ ఈ భూములు వేల కోట్ల రూపాయలు పలుకుతున్నాయి. 30-50 సంవత్సరాల క్రితం ఎకరా రూ.500 ఉంటే, ఇప్పుడు ఎకరా రూ.50 లక్షల పలుకుతోంది. ప్రస్తుతం ఆ భూములు అసలైన భూయజమానుల చేతుల్లో లేవు. ఉదయగిరి ప్రాంతం అంతా కొండలు, మిట్టలు. ఇక్కడ పెద్ద ఎత్తున భూములు పంపిణీ చేశారు. అక్కడ ఓ రాజకీయ కుటుంబం చేతిలో సుమారు 3 వేల ఎకరాలు ఉన్నట్లు తెలుస్తోంది. గ్రామాల్లోని అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీల నేతల చేతుల్లో వందల ఎకరాలు



పెట్టుకున్నారు. ఓ ప్రతిపక్ష రాజకీయ నేత చేతిలో 200 ఎకరాలున్నాయి. కావలి ప్రాంతంలోని దామవరం ప్రాంతంలో అధికారపార్టీ నేత చేతిలో వందల ఎకరాలు అసైన్డ్‌మెంట్ భూములున్నాయి. వీటిపై ఫిర్యాదులున్నాయి. కొడవలూరు మండలంలో పేదల పేరుతో అసైన్డ్‌మెంట్ భూములు తీసుకున్న అధికారపార్టీ నేతల ఒకరు గ్రావెల్, మట్టి తరలిస్తున్నారు. జిల్లాలో సుమారు 60 వేల ఎకరాలు అసైన్డ్‌మెంట్ భూములుంటే అందుకు కనీసం 10 నుంచి 20 శాతం భూములు లబ్ధిదారుల చేతుల్లో లేవని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అధికారులకు లెక్కలు తెలిసినా రాజకీయ పలుకుబడి ముందు మౌనంగా ఉండిపోతున్నారు. మా తాతల భూములు లాకున్నారంటూ ప్రస్తుతం పేదలు గగ్గోలు పెడుతున్నారు...

ప్రభుత్వ పెద్దల హైడ్రామా..!

రాష్ట్ర ప్రభుత్వం 2003కు ముందు ఉన్న అసైన్డ్‌మెంట్ భూములకు హక్కు పత్రాలు ఇవ్వడంతోపాటు, భూములు లేని నిరుపేదలకు భూములిస్తామని ప్రకటించింది. అందుకు అనుగుణంగా జిల్లా వ్యాపితంగా గ్రామ సభలు నిర్వహించారు. పేదలు తమకు భూములివ్వాలని అర్జీలు పెట్టుకున్నారు. ఏ గ్రామంలో ఉన్న, ఎక్కడ అవకాశం ఉంటే భూములు ఇవ్వడానికి ప్రభుత్వం జిఒ ఇచ్చింది. ఎక్కడా భూములు లేవని చెబుతున్నారు. జిల్లాలోని డెల్టా ప్రాంతాల్లో ఎక్కడా భూమి ఖాళీగా కనిపించడం లేదు. మెట్ట ప్రాంతాల్లో వందలాది ఎకరాలున్నాయి. కొన్ని ప్రాంతాల్లో భూములున్నా ఎక్కడా సమాచారం ఇవ్వడం లేదు. సచివాలయ సిబ్బంది, రెవెన్యూ అధికారులు భూముల వివరాలు అధికారపార్టీ నేతల చేతికిస్తున్నారని తెలుస్తోంది. అధికారపార్టీ నేతలు తమకు అనుకూలమైన వ్యక్తుల పేర్లను సిఫార్సు చేస్తున్నారని తెలుస్తోంది. ఈనెల 14న వరకు గ్రామాల్లో అర్జీలు స్వీకరించారు. గతంలో అసైన్డ్‌మెంట్ భూములు పంపిణీ చేయడానికి స్థానిక ఎంఎల్ఎ చైర్మన్‌గా ఆర్‌డిఒ, తహశీల్దారులతోపాటు కమిటీ ఉండేది. సమావేశం నిర్వహించి, ఎవరికి ఎంత భూమి ఇవ్వాలో నిర్ణయం తీసుకునే వారు. ప్రస్తుతం ఆలాంటి కమిటీలను రద్దు చేశారు. భూపంపిణీ, పాత భూములకు పట్టాల పంపిణీలో అసలైన లబ్ధిదారులకు కాకుండా అధికారపార్టీ నేతలు సిఫార్సులకే ప్రాధాన్యత ఇస్తారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

రక్తదాతలకు సన్మానం

ప్రజాశక్తి-నెల్లూరు :ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి జిల్లా శాఖ రక్త నిధి కేంద్రంలో జాతీయ స్వచ్ఛంద రక్త దాన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా ఇండియన్ సొసైటీ ఆఫ్ బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ అండ్ ఇమ్యునోహెమటాలజీ వ్యవస్థాపకులైన డా. జె.జి జోలీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రెడ్‌క్రాస్ చైర్మన్, ఎంఎల్‌సి పి.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడారు. అనంతరం అత్యధిక సార్లు రక్త దానం చేయించిన సుమారు 109 రక్త ప్రేపరకులకు (మోటివేటర్స్) జ్ఞాపికలు , ప్రశంసా పత్రాలతో అందజేసి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వైస్ చైర్మన్ డి.సుధీర్ నాయుడు, జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు దాసరి రాజేంద్ర ప్రసాద్, ఎం. కోటారెడ్డి, సి. జనార్ధన్ రాజు, కె. శ్రీహరి రెడ్డి, వి. విజయ కుమార్ రెడ్డి , రక్త నిధి కన్వీనరు సి. హెచ్ అజయ్ బాబు, ఎ.ఆర్.వి. కన్వీనరు బి. వెంకు రెడ్డి, యూత్ రెడ్ క్రాస్ కన్వీనరు రంజని ఉన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు


ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ఫేస్ వాష్ కార్యక్రమం, పటిష్టంగా హైవే మొబైల్స్ గస్తీ నిర్వహిస్తున్నట్లు ఎస్‌పి డాక్టర్ కె.తిరెమలేశ్వరరెడ్డి పేర్కొన్నారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు నివారణే లక్ష్యంగా రాత్రిపూట తిరిగే వాహనదారులను అప్రమత్తం చేస్తూ, హైవే పై వాహనాల వేగాన్ని తగ్గించడానికి ఫేస్ వాష్ కార్యక్రమాన్ని విస్తతంగా నిర్వహించారు. జిల్లాలో ఉన్న 7 హైవే మొబైల్స్, సంబంధిత పోలీసు అధికారులతో హైవేల మీద, డాబా హెూటల్స్ వద్ద ఎట్టి పరిస్థితులలో వాహ నాలను రోడ్డు మీద పార్కింగ్ చేయకుండా హైవే మొబైల్స్ ద్వారాపర్య వేక్షించారు.

'కలాం'కు నివాళి

నెల్లూరు :భారత మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం గారి 92 జయంతి కార్యక్రమాన్ని 10 ఆంధ్ర నేవల్ యూనిట్ ఎన్సిసి కె ఎన్ ఆర్ నగరపాలక ఉన్నత పాఠశాల బీవీ నగర్ అసోసియేట్ ఎన్‌సిసి ఆఫీసర్ గుండాల నరేంద్రబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. వేదయపాలెం సెంటర్ మున్సిపల్ పార్కు వద్ద గల శ్రీ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. గుండాల నరేంద్రబాబు కలాం సేవలను కొనియాడారు.

'జగనన్నకు చెబుదాం' అర్జీలకు సత్వర పరిష్కారం

ప్రజాశక్తి -నెల్లూరు :జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమానికి ప్రజల నుంచి అందే అర్జీలు మళ్లీ మళ్లీ పునరా వతం కాకుండా సంతప్తికరస్థాయిలో, సకాలంలో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మ నాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో జెసి ఆర్.కూర్మనాథ్, డిఆర్‌ఒ వెంకట నారాయణమ్మ, డిఆర్ డిఎ పీడీ సాంబశివారెడ్డి, జెడ్‌పి సిఇఒ చిరంజీవితో కలిసి జగనన్నకు చెబుదాం.. కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మెప్మా, ఐసిడిఎస్ పీడీలు రవీంద్ర, హేనా సుజన్, హౌసింగ్ పీడీ నాగరాజు, బీసీ, మైనారిటీ, ఎస్సీ, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు వెంకటయ్య, నిర్మలాదేవి, రమేష్, పరిమళ, సర్వే రికార్డుల ఏడి హనుమాన్ ప్రసాద్ ఉన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్ ఆర్ కూర్మనాథ్

వికలాంగులకు రూ. 6 వేలు పింఛన్ ఇవ్వాలి

రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, గత ఎన్నికల సమయంలో చేసిన హామీల ప్రకరం పెన్షన్ రూ.6 వేలు అందజేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు ఆవుల నాగేంద్ర పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో స్పందన కార్యక్రమానికి వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పలువురు వికలాంగులు హాజరై తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మానాథ్‌కు వినతిపత్రం అందజేశారు. ఆ సమితి జిల్లా కన్వీనర్ తాటిపర్తి అంకబాబు పాల్గొన్నారు.

పూర్వీకుల ఆస్తిని ప్పగించండి..

వలేటివారి పాళెం మండలం, బండ వారి పాళెం గ్రామంలో సర్వే నెంబరు. 334లో 14.28 సెంట్ల భూమి పూర్వీకులకు చెంది భూమిని తమకు అప్పగించాలని ఉప్పలపాడు గ్రామానికి చెందిన బాధితుడు గోవర్ధనం జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు.

కార్పొరేషన్ కార్యాలయంలో వినతులు స్వీకరణ

స్పందన కార్యక్రమంలో స్వీకరించిన వినతులను క్షుణ్ణంగా విచారించి ప్రజల సమస్యలకు దారి చూపి నాణ్యమైన పరిష్కారాలు అందించి ఫిర్యాదులు పునరావతం కాకుండా చూడాలని డిప్యూటీ కమిషనర్ చెన్నుడు పేర్కొన్నారు. నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలోని ఎపిజె అబ్దుల్ కలాం సమావేశం మందిరంలో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. ఆయన పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.కార్యక్రమంలో నగరపాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఎస్‌పి కార్యాలయంలో..

స్థానిక ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమానికి భాదితులను నుంచి 104 ఫిర్యాదు స్వీకరించినట్లు ఎస్‌ఫి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి పేర్కొన్నారు.ట్రైనీ కలెక్టర్ వి. సంజన సింహ, అడిషనల్ ఎస్‌పి (అడ్మిన్), (క్రైమ్స్), సెల్-2 డిఎస్‌పి, ఏఆర్ డిఎస్‌పి, ఎస్‌బి సిఐ, వెల్ఫేర్ ఆర్ఐ, స్పందన సిబ్బంది పాల్గొన్నారు.

టిడ్కో గృహాలు పంపిణీ చేయాలి : సిపిఐ

ప్రజాశక్తి-కందుకూరు : పేదల సొంతింటి కల నెరవేరుతుందని టిట్కో గహాల లబ్ధిదారులు దాదాపు 7 సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్న పభుత్వం వారిపై కనికరం చూపటం లేదని సిపిఐ కార్యదర్శి బి సురేష్ బాబు పేర్కొన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎంఎల్ఎ మున్సిపల్ కమిషనర్ చొరవ తీసుకొని లబ్ధిదారులకు ఇళ్లను స్వాధీనం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో లబ్ధిదారులతో కలిసి గహాలను స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు.

ఇంటింటా టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు: 'బాబుతో నేను' ఇంటింటికి ప్రచారం కార్యక్రమం కందుకూరులో కొన సాగుతోంది. సోమవారం కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేస్తూ, చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి వివరించారు. 9వ వార్డు లోని రామాలయంలో పూజల అనంతరం గాయత్రి డిగ్రీ కాలేజీ, రెవెన్యూ కాలనీ ప్రాంతాల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు అధ్యక్షుడు రమేష్ బాబు, స్థానిక నాయకులు చదలవాడ కొండయ్య, దామా మల్లికార్జున, కాకుమాని శ్రీను, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు చెన్నారెడ్డి వెంక టరమణ, చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, దామా కోటేశ్వరరావు, దూదిపల్లి మహేష్, కల్లూరి శీను, ఇమ్మానియేల్, ఏసుపోగు రవి, సుదర్శన్, గోచిపోతల మోషే, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, రాయపాటి శ్రీనివాసరావు, బత్తిన మాల్యాద్రి పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఇంటూరి

పేదలకు భోజనం పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు :ఆకలితో ఉన్న వారి ఆకలిని తీరుద్దాం వాళ్ళ కళ్ళల్లో ఆనందాన్ని చూద్దాం అనే నినాదంతో పేదల ఆకలి తీర్చే దిశగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సేవలందిస్తోంది. అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా సోమవారం కీర్తిశేషులు నల్లూరి బాల చంద్రుడు ప్రథమ వర్ధంతి సందర్భంగా నల్లూరి శారద వారి కుటుంబ సభ్యుల సహకారంతో కందుకూరు పట్టణ వీధుల్లో తిరుగుతూ ఉండే యాచకులకు నిరాశ్రయులకు మధ్యాహ్నం భోజనం ప్యాకెట్లు, పండ్లు పంపిణీ చేశారు. శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవాహ్రదయ శ్రీ రవ్వా శ్రీనివాసులు సభ్యులు చీదెళ్ళ క్రష్ణ, ఇన్నమూరి శ్రీనివాసులు, గోనుగుంట వేణుగోపాలరావు, చిన్ని వెంకటేశ్వర్లు ఉన్నారు.

చిన్నారులను గ్రంథాలయానికి పంపించరూ..!

ప్రజాశక్తి-కందుకూరు : దసరా సెలవుల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను కందుకూరు శాఖా గ్రంథాలయానికి పంపాలని గ్రంథపాలకురాలు పి నాగ రజిని కోరారు. ఈనెల 15 నుంచి 24 వరకు కందుకూరు గ్రంథాలయంలో చదవడం.. మాకిష్టం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. దసరా సెలవుల్లో విద్యార్థులతో నీతి కథలు చదివి చదివించడం, వారితో కథలు చెప్పించడం, రాయించడం వంటి కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

ఉలవపాడు : ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో దసరా సెలవుల సందర్భంగా సోమవారం నుండి "చదవటం మాకు ఇష్టం "అనే కార్యక్రమాన్ని స్థానిక గ్రంథ పాలకులు డి. కోటేశ్వరరావు ప్రారంభించారు. విద్యార్థులకు నీతి కథలు, జాతీయ నాయకుల జీవిత చరిత్రలు, సైన్స్ విజ్ఞానం, జనరల్ నాలెడ్జి పుస్తకాలు చదివించారు. 35 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఎన్నికలకు సిద్ధం కావాలి : టిడిపి

ప్రజాశక్తి-ఉలవపాడు : ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండల కేంద్రం మైన ఉలవపాడు లో మండల టిడిపి సమావేశం సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షులు ఆర్. సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. ఇంటూరి నాగేశ్వర రావు హాజరై మాట్లాడారు. చంద్రబాబు అరెస్ట్ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి అక్రమ కేసు యొక్క వాస్తవాలను వివరించాలని ఆయన సూచించారు. ఓటరు జాబితాపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉలవపాడు మండల టిడిపి పార్టీప్రధాన కార్యదర్శి సుదర్శన్ శ్రీనివాసులు, క స్టర్ ఇంచార్జి పో లుయిన శ్రీనివాసులు, బెల్లం కష్ణమోహన్, ఎంపీటీసీ దార్ల యలమందమ్మ ఉన్నారు.



మాట్లాడుతున్న ఇంటూరి నాగేశ్వరరావు

ఐఎఫ్‌సి ఫౌండేషన్ సేవలు

ప్రజాశక్తి-కందుకూరు :'ఆకలికి అందరూ బంధువులే అనే నినాదంతో ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ కందుకూరు వారి ఆధ్వర్యంలో సోమవారం దాతల సహాయంతో పట్టణంలో పేదలను గుర్తించి వారికి భోజనాల ప్యాకెట్లు అందించారు. ప్రతి ఒక్కరు తమ సామాజిక బాధ్యతగా పేదవారికి సాయం అందిస్తే సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని ఫౌండేషన్ సెక్రెటరీ షంషేర్ తెలిపారు. ప్రెసిడెంట్ సాజిద్,ట్రజరర్ హాఫీజ్, ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్ షంషఉద్దీన్ పాల్గొన్నారు.

పలుచోట్ల 'జగనన్న ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి -గుడ్లూరు : మండలంలోని సాలిపేట గ్రామ సచివాలయ కేంద్రంలో ఎంఎల్ఎ మానుగుంట మహేందర్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు వైద్యాధికారి డాక్టర్ మారుతీ రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి తరలివచ్చిన 350 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ సాయి ప్రియాంక రాహుల్ కష్ణ వైద్య నిపుణులు భార్గవ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు :సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారని కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరావు తెలిపారు. సోమవారం గ్రామంలోని సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా గ్రామ వాలంటీర్లు, ఏఎన్ఎం,ఆశ వర్కర్స్ గ్రామంలోని ఇంటింటికి తిరిగి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారని తెలిపారు.వివిధ రకాల అనారోగ్యాలతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులను, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న బాధితులకు వైద్యం అందించేందుకు మండల వైద్యాధికారులు మెడికల్ క్యాంపులో పాల్గొని బాధితులను పరీక్షించారు. వైద్య పరీక్షల అనంతరం బాధితులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అంగన్వాడి సూపర్‌వైజర్ ప్రభావతి ఆధ్వర్యంలో న్యూట్రిషన్ ఫుడ్,చిరుధాన్యాలతో తయారుచేసిన వంటలను తయారుచేసి ఏర్పాటు చేశారు మండల వైద్యాధికారి డాక్టర్ స్వాతి,స్పెషలిస్ట్ డాక్టర్స్ కళ్యాణ్ కుమార్,నాగమణి ఉన్నారు.



గడ్లూరు మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

కరాటే పోటీలలో 'ఆములూరు' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :కరాటే పోటీల్లో మండలం సౌత్ ఆములూరు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఈ పోటీల్లో బంగారు, వెండి కాంస్య పతకాలు సాధించారు. తిరుపతి జిల్లాలో ఈ నెల 15వ తేదీన జరిగిన ఫస్ట్ ఏపీ స్టేట్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ - 2023 పోటీలలో సౌత్ ఆములూరు స్కూల్ విద్యార్థులు కరాటే పోటీలలో విజేతలుగా నిలిచి, బంగారు, వెండి ,కాంస్య పథకాలు సాధించారు. వి. బస్వంత్ రెండు బంగారు పథకాలు సాధించగా, మండల ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల సౌత్ ఆములూరు విద్యార్థి గడిదేసి శశాంక్ బంగారు, వెండి పథకాలను సాధించారు. . ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయు లు షేక్. అహ్మద్ భాష కరాటే పోటీల్లో పతకాలను సాధించిన చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను స్పోర్ట్స్ కరాటే ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ షిహాన్ ఎన్ .మురళి అభినందించారు. విద్యార్థులకు ఉత్తమ శిక్షణ అందిస్తున్న మాస్టర్ అశోక్ ను అభినందించారు.

కౌలు రైతులను ఆదుకోవాలి

నెల్లూరు : కౌలు రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వారికి అందజేసేం దుకు జిల్లా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కన్వీనర్ ఎస్‌కె షాన్‌వాజ్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ వద్ద స్పందన కార్యక్రమ ంలో పాల్గొన్న ఆయన జిల్లా కౌలు రైతుల సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వాటిని పరిష్కరించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తు వినతిపత్రం అందజేశారు. కౌలు రైతులు నెల్లూరు రమణయ్య, కండె శివప్రసాద్, షేక్ మహ్మద్ రఫీ, పముజుల వెంకటేశ్వర్లు, సిహెచ్ వెంకటరమణ పాల్గొన్నారు.



రిటైర్డ్ లెక్చరర్ కృష్ణారావు హఠాన్మరణం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరిగే మెడికల్ క్యాంపులో ప్రధాన పాత్ర పోషిస్తున్న రిటైర్డ్ లెక్చరర్ కృష్ణారావు(65) సోమవారం ఉదయం అకస్మాత్తుగా గుండెపోటుతో మృతిచెందారు. కృష్ణారావు మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబ సభ్యులకు డాక్టర్ జెట్టి శేషారెడ్డి మెడికల్ క్యాంపు నిర్వహణ కమిటి ప్రగాఢ సంతాపం తెలియజేసింది.



కృష్ణారావు(ఫైల్)

రాజకీయాలు సమాజ సేవ కోసమే..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

రాజకీయాలు అనేవి సమాజ సేవ కోసమేనని, ప్రజల సమస్యలు తెలుసుకొని వారికి భరోసా కల్పిస్తూ టిడిపి, పొంగూరు నారాయణ ఆవశ్యకతను ప్రజలకు వివరించాలని నెల్లూరు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. నెల్లూరు గోమతి నగర్ లో మాజీ మంత్రి పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో 39వ డివిజన్ విస్తతస్థాయి సమీక్ష సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ కన్వీనర్లు, బిఎల్‌ఒలు, బూత్ పరిధిలో విస్తతంగా పర్యటించి చిరునవ్వుతో పలకరిస్తూ ప్రజలకు మేమున్నామన్న భరోసా కల్పించాలన్నారు. రాజకీయాలు అనేవి సమాజం కోసమేనని ప్రజలకు ఓటర్లకు టిడిపి, పొంగూరు నారాయణ ఆవశ్యకతను వివరించాలన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మామిడాల మధు, తాళ్లపాక అనురాధ, విజేత రెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

జనసేనలో చీడపురుగు 'నాదెండ్ల' : కేతంరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్ : నాదెండ్ల మనోహర్ జనసేన పార్టీకి ఓ చీడపురుగు వంటి వ్యక్తి అని వైసిపి నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి పేర్కొన్నారు. వైసిపి తీర్థంపుచ్చుకున్న నేపథ్యంలో సోమవారం ఆయన స్థానిక మాగుంట లే అవుట్‌లోని వైసిపి జిల్లా కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. పెద్దలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆహ్వానం మేరకు వైసిపిలో చేరానని, తమ ఆశీస్సులు అందించిన ఎంపీలు విజయసాయి రెడ్డి, ఎంపి గురుమూర్తి, మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. జనసేన పార్టీ అధికార ప్రతినిధి నాదెండ్ల మనోహర్ వల్ల ఆ పార్టీకి తీవ్ర డ్యామేజ్ జరుగుతుందని కేతన్ రెడ్డి వినోద్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు .వైసిపి తరపున జిల్లాలో ఎంఎల్‌లుగా నిలబడే వారి అందరిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు తన శక్తి మేరకు కృషి చేస్తానన్నారు.



మాట్లాడుతున్న కేతంరెడ్డి వినోద్‌రెడ్డి

'నాదెండ్ల'ను విమర్శించే స్థాయి 'కేతంరెడ్డి'కి లేదు..

జనసేన నగర అధ్యక్షులు సుజయ్‌బాబు

ప్రజాశక్తి నెల్లూరు అర్బన్ : జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను విమర్శించే స్థాయి కేతంరెడ్డి వినోద్‌రెడ్డికి లేదని జనసేన నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు పేర్కొన్నారు. సోమవారం నగరంలోని జనసేన జిల్లా కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. నెల్లూరు జిల్లాకు చెందిన ముగ్గురు వైసిపి ఎంఎల్ఎలు పార్టీ మారితే ఆ పార్టీ ఏమిచేయలేకపోయిందని, జనసేన నుంచి ఒక చోటా నాయకుడు వైసిపిలో చేరితే సంబర పడిపోతున్నారని, అంటే జిల్లా వైసిపి స్థాయి తగ్గిందా ..కేతంరెడ్డి స్థాయి పెరిగిందో అర్థం కావడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. స్వప్రయోజనాల కోసమే కేతంరెడ్డి జనసేన పార్టీని వాడుకున్నారని, ఆయన పార్టీకి ఒక్క శాతం కూడా ఉపయోగపడలేదన్నారు. ఆరు నెలల కిందటే జిల్లా అధ్యక్షుడు మను క్రాంత్‌రెడ్డి కేతంరెడ్డిని సస్పెండ్ చేశారని, అధిష్టానం కాళ్లు పట్టుకుని సస్పెన్షన్ ఎత్తివేయిం చుకున్నారన్నారు. నెల్లూరు నగర ఎంఎల్ఎలతో కలిసి పనిచేయగలవా అని సవాల్ విసిరారు. వైసిపికిలో నెల్లూరు జిల్లాలో నూకలు చెల్లిపోయే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు..



మాట్లాడుతున్న సుజయ్‌బాబు

ఆకట్టుకున్న కోలాటం

ప్రజాశక్తి నెల్లూరు సిటీ

శరవన్న రాత్రుల సందర్భంగా టౌన్ ఆస్పేటలోని కన్యకా పరమేశ్వరి ఆలయం విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. ఆలయంలోని అమ్మవారు సోమవారం ఖ బాల త్రిపుర సుందరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ఏర్పాటు చేసిన కోలాటం చూపరులను ఆకట్టుకుంది. అమ్మవారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ఆలయ ధర్మకర్తల మండలి గౌరవ అధ్యక్షులు, నూడా చైర్మన్ ముక్కాల ద్వారకనాథ్ ప్రెసిడెంట్ శ్రీరామ్ వెంకట సురేష్, వైస్ ప్రెసిడెంట్ జనార్ధన రావు, సెక్రటరీ రమేష్ బాబు, కోశాధికారి ఈశ్వర మురళీకష్ణ, జాయింట్ సెక్రటరీ రమేష్ బాబు, మురళి పాల్గొన్నారు.

వైసిపి అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..

మాజీ మంత్రి పొంగూరు నారాయణ


ప్రజాశక్తి-నెల్లూరు సిటీ : రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాక్షస, అరాచక పాలన సాగిస్తూ హక్కులను పూర్తిగా హరిస్తున్నారని, దీనిపై ప్రజలను చైతన్యవంతులను చేయాలని మాజీ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు గోమతి క్యాంపు కార్యాలయంలో 13,14,39,43 తదితర డివిజన్ల పార్టీ నాయకులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. 2024 ఎన్నికల్లో టిడిపి గెలుపును ఎవరు ఆపలేర న్నారు. పార్టీపై ప్రజల్లో అనూహ్య స్పందన వస్తుందని ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. రాక్షస పాలన అందిస్తున్న జగన్ కి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. చంద్రబాబు త్వరలోనే నిజాయతీగా బయటకు రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. టిడిపి పార్లమెంటు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరీముల్లా పాల్గొన్నారు.



సమీక్షిస్తున్న మాజీ మంత్రి నారాయణ

పేదరికాన్ని రూపుమాపడమే లక్ష్యం : వైసిపి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :పేదరికాన్ని రూపమాపడమే వైసిపి ప్రభుత్వ లక్ష్యం, అందుకే సిఎం జగన్మోహన్‌రెడ్డి మళ్లీ సిఎం కావాల్సిన అవసరముందని వైసిపి నాయకులు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని నరుకూరులోని రిషి కళ్యాణ మండపంలో ఎపికి మళ్లీ జగనే సీఎం ఎందుకు కావాలి.. అనే కార్యక్రమం జరిగింది. వైసిపి మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి తలమంచి సు రేంద్ర బాబు, ఎంపిపి ఉప్పల స్వర్ణలత, ఎఎంసి డైరెక్టర్ మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్, చెరుకూరు శ్రీనివాసులు నాయుడు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాల విప్లవం రాష్ట్రంలో జరుగుతుందన్నారు. సిఎం జగన్ అంటేనే ఒక సంక ల్పం అని కొనియాడారు. వైసీపీ నాయకు లు, ప్రజాప్రతినిధులు, సచివాలయం కన్వీనర్లు, గహ సారదులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసిపి నాయకులు

ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలి : ఎంఎల్‌సి

ప్రజాశక్తి - నెల్లూరు డెస్క్ : ఆంగ్ల విద్యాబోధనలో ప్రభుత్వం అనుసరిస్తున్న లక్ష్యాలను అధిగమించేందుకు ఆంగ్ల ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి కోరారు. నెల్లూరు నగరంలో ప్రభుత్వ ఇంగ్లీషు ఉపాధ్యాయుల ఈటా కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఇంగ్లీష్ సబ్జెక్టులో ప్రావీణ్యం కలిగిన ఉపాధ్యాయులను సత్కరించారు. అనంతరం సూరి శివరాం మూర్తి రాసిన లీటరరీ గిఫ్ట్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇంగ్లీష్ విద్యకు అధిక ప్రాధాన్యతని స్తుంద న్నారు. విద్యార్థులకు టోఫెల్ శిక్షణను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఆంగ్ల ఉపాధ్యాయులు టోఫెల్ శిక్షణ సమర్థవంతంగా ముందుకు తీసుకువెళ్లి ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. నెల్లూరు అర్బన్ ఎంఇఒ అబ్దుల్ హమీద్, ఈటా జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, కపాల్ ఉన్నారు.



కరపత్రాలు ఆవిష్కరణ



ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని టౌన్ కాలేజీలో సోమవారం ఎంఎస్‌పి మండల ఇన్‌ఛార్జి దుడ్డు రవిమాదిగ ఆధ్వర్యంలో మాదిగల విశ్వరూప పాదయాత్ర కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పి జిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదగ మాట్లాడుతూ శీతాకాల పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్‌షి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. దాని కోసం చేపట్టే మంద కృష్ణ మాదిగ పాదయాత్ర అక్టోబర్ 7న అలంపూర్ నుండి నవంబర్7 హైదరాబాద్ వరకు మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర కొనసాగుతుందని తెలియజేశారు. అందులో భాగంగా విశ్వరూప మహా పాదయాత్రను విజయవంతం చేయాలన్నారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ప్రతి మాదిగ పల్లెకు కరపత్రం చేరే విధంగా ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల నాయకులు ఎఎస్‌పేట మండలంలోని పాదయాత్రకు సంఘీబావంగా గ్రామగ్రామాలలో ప్రచారం చేయాలని ఎంఆర్‌పిఎస్ నేతలు తెలిపారు. విశ్వరూప పాదయాత్ర విజయవంతం కోసం ప్రతీకార్యకర్త శ్రమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా కోకన్వీనర్ తాటిపర్తి లక్ష్మయ్య మాదిగ, ఎంఎంఎస్ మహిళ రాష్ట్ర నాయకురాలు గంగపట్ల లక్ష్మమ్మ మాదిగ, ఎంఎస్‌పి, ఎంఆర్‌పిఎస్ నాయకులు కప్పల నాగార్జున, చాట్ల ఆనంద్, వెంకట్రావు, చెంచల అశోక్, కప్పల తిరుపతి మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

వెంకట్రావుకు 'బెస్ట్ పేపర్' అవార్డు



ప్రజాశక్తి-కావలి : జవహర్ భారతి డిగ్రీ కళాశాల గ్రంథాలయాధికారి డాక్టర్ డి.వెంకటరావు సమర్పించిన "ఆడియోబుక్ - పూర్వాపరాలు" అనుపరిశోధనా వ్యాసం "బెస్ట్ పేపర్ అవార్డు"కు ఎంపికయ్యారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రిసెర్చ్ వారి సమర్పణలో "గూగుల్ యుగంలో గ్రంథాలయాల పునరుజ్జీవనం" అనే జాతీయ సదస్సు శాలిస్ అనే గ్రంథాలయ సంఘం నిర్వహణలో నేషనల్ ఇంజనీరింగ్ కళాశాల కోవిలపట్టి, తూతుకూడి జిల్లా, తమిళనాడులో అక్టోబర్ 13, 14 తేదీలలో జరిగింది. ఈ సదస్సుకు దేశం నలుమూలల నుండి లైబ్రరి ప్రొఫెషనల్స్ పాల్గొని 117 పరిశోధనా వ్యాసాలు సమర్పించారు. అన్ని పరిశోధనా వ్యాసాలలో కావలిలోని జవహర్ భారతి డిగ్రీ కళాశాల గ్రంథాలయాధికారి డాక్టర్ డి.వెంకటరావు సమర్పించిన "ఆడియోబుక్ -పూర్వాపరాలు" అనుపరిశోధనా వ్యాసం "బెస్ట్ పేపర్ అవార్డు"కు ఎంపికైంది. ఈ అవార్డును జాతీయ సదస్సు ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ అనూప్‌కుమార్‌రెడ్డి, డాక్యుమెంటేషన్ ఆఫీసర్, జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ, ఢిల్లీ చేతుల మీదుగా ఈ అవార్డును డాక్టర్ డి.వెంకటరావు బహూకరించారు. బెస్ట్ పేపర్ అవార్డు పొందినందుకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రాజగోపాల్ రెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.మాల్యాద్రి, డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు, అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

ఫండ్ యాక్ట్‌ను వెనక్కి తీసుకోవాలి



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : అడ్వొకేట్ ఫండ్ యాక్ట్‌ను రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన సవరణ ఉపసంహరించుకోవాలని ఆత్మకూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. సోమవారం పట్టణంలోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అడ్వకేట్ వెల్ఫేర్ ఫండ్ యాక్ట్‌కు 12బి సవరణ చేయడం ద్వారా ఈరోజు కోర్టులో వేసే ప్రతి సివిల్‌లోనూ, క్రిమినల్‌లోనూ ప్రతి పిటిషన్‌పై రూ.20 అదనంగా అడ్వకేట్ సహాయ నిధిని ఆశించిందని లేకపోతే అటువంటి పిటిషన్ను తిరస్కరించబడతాయని చట్టం చేశారన్నారు. ఈ చట్టం అన్యాయం అక్రమమని, ఇది పేదలపై ఆర్థిక భారం వేసేది అని తెలిపారు. అడ్వకేట్‌లపై పని భారం పెంచేది, ఇది ఆదరణ కాదని అడ్వకేట్ల సంఘం తీసుకోవాలని, అగ్రికల్ అభిప్రాయాలు తీసుకోకుండా అడ్వకేట్ల సంక్షేమం పేరుతో ఇటువంటి పథకాలు ప్రవేశపెట్టడాన్ని ఆత్మకూరు బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు శేషారెడ్డి, ఎం.వెంకటేశ్వర్లు, ఎల్‌వి రమణయ్య, తిరుపతయ్య, మధు, రాజగోపాల్, సురేష్, మల్లికార్జున, రసూల్, చంటి, రహంతుని పాల్గొన్నారు.

బాల్యవివాహాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని అరుంధతీయపాలెం సమ్మెక్య -2 బాల్య వివాహాలను నిషేధించాలని, ప్రతిఒక్కరూ ఆయా ప్రాంతంలో ఎటువంటి బాల్యవివాహాలు జరగకుండా చూడాలని సోమవారం ఎస్‌ఎల్‌ఎఫ్ పొదుపు గ్రూపు సభ్యులందరికీ మెప్మా సిఒ మాధవి సమావేశం నిర్వహించారు. బాల్యవివాహాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ బాలికలకు బాల్య వివాహాలు చేసి బాధ్యత తీరిందని తల్లిదండ్రులు అనాలోచితంగా తీసుకొని వారి జీవితాలను నాశనం చేయవద్దని తెలిపారు. బాలికల రక్షణ సంరక్షణ బాధ్యత తల్లిదండ్రులు దేనిని అన్నారు. సమావేశంలో సిఒ మాధవి, ఆర్‌పి సుభాషిని, సంఘ సభ్యులు, పొదుపు గ్రూపు లీడర్లు పాల్గొన్నారు.

సచివాలయాల్లో తహశీల్దారు తనిఖీలు

ప్రజాశక్తి-సంగం : సంగంలోని -1, 2 సచివాలయాల్లో తహశీల్దార్ నాగరాజు సోమవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. సచివాలయాల్లోని రికార్డులు పరిశీలించి సంక్షేమ పథకాల అమలు తీరు గురించి సిబ్బంది అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరును పరిశీలించి, పని తీరుపై ఆరా తీశారు. సిబ్బంది తప్పనిసరిగా యూనిఫారం ధరించాలని సూచించారు.

ఆహార పొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : సమస్యల పరిష్కారం కోసం సోమవారం వచ్చే స్పందన అర్జీదారులకు టిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం సహకారంతో ఆర్‌డిఒ శీనానాయక్ భోజనం పొట్లాలు, మజ్జిగ, మంచినీటి సీసాలు పంపిణీ చేశారు. రెడ్‌క్రాస్ ద్వారా ప్రతీ మజ్జిగ, భోజనం పొట్లాలు, మంచినీటి సీసాలు పంపిణీ చేస్తున్నామని ఆర్‌డిఒ తెలిపారు. ఈ సందర్భంగా టిబిఎస్ యాజమాన్యాన్ని ఆర్‌డిఒ అభినందించారు. రెడ్‌క్రాస్ జిల్లా వైస్ ఛైర్మన్ దామిశెట్టి సుధీర్ నాయుడు, జిల్లా పాలక మండలి సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు, కావలి శాఖ ఛైర్మన్ డి.రవిప్రకాష్, రెడ్‌క్రాస్ జీవితసభ్యులు కె.వి.కృష్ణారెడ్డి, పి.లోకేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

18న 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ప్రాంగణంలో 18న జగనన్నకు చెబుదాం కార్యక్రమం ఉదయం 10గంటలకు జరుగుతుందని ఎంపిడిఒ నాగమణి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్, అన్ని శాఖల అధికారులు పాల్గొని ప్రజల సమస్యల పరిష్కారానికి అర్జీలు స్వీకరించను న్నట్లు తెలిపారు. కావున మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


సమస్యలు పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని సమస్యల పరిష్కారానికి స్పందనలో బాధితులు తీసుకొచ్చే అర్జీల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తహశీ ల్దారు జగదీష్ తెలిపారు. స్పందన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదన్నారు. సోమవారం స్పందనలో వచ్చిన అర్జీలను పూర్తిగా పరిశీలించి వారికి పరిష్కారం చేసే విధంగా తాను కృషి చేస్తానని తెలియజేశారు.

చంద్రబాబుపై నల్లపరెడ్డి విమర్శలు

ప్రజాశక్తి-కొడవలూరు : జైల్లో చంద్రబాబు బరువు తగ్గారని ఆయన భార్య, కోడలు, కుమారుడు, సీనియర్ నాయకులు డ్రామాలు ఆడుతున్నారని ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని రేగడిచలికలో సోమవారం గడపగడపకు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు జైలు కెళ్ళక కిలో బరువు పెరిగారని తెలిపారు. సమావేశంలో డీసీఎంఎస్ ఛైర్మన్ వీరి చలపతిరావు, మండల కన్వీనర్ గంధం వెంకట శేషయ్య, ఎంపీపీ జి.శ్రీనివాసులు, సర్పంచ్‌లు నల్లావుల శ్రీనివాసులు, పెనాక అనూష, సొసైటీ ఛైర్మన్ దినవహించి శివకు మార్, ఎంపీటీసీ రాజమ్మ, పి.కళ్యాణ్, పెనాక సుభాష్ రెడ్డి పాల్గొన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య



ప్రజాశక్తి-వరికుంటపాడు : భార్యాభర్తల మనస్పర్థల కారణంగా ఓ వ్యక్తి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని విరువూరు పంచాయతీ పాపన్నగారిపల్లి ఎస్‌సి కాలనీలో సోమవారం వెలుగు చూసింది. పోలీసుల వివరాల మేరకు.. కాలనీకి చెందిన రాచపూడి రవి(26) కి సుమారు 10ఏళ్ల క్రితం జలదంకి మండలం పుల్లలపల్లికి చెందిన భారతితో వివాహమైంది. గత 10రోజుల క్రితం భార్యభర్తలు గొడవ పడడంతో మనస్పర్థలు వచ్చి భార్య భారతి తన పిల్లలను తీసుకొని చెన్నైలో ఉన్న తల్లిదండ్రుల వద్దకు వెళ్లిపోయింది. దాంతో రవి మనసుకి రోజు భార్య ఇంటికి వెళ్లి తిరిగి వచ్చాడు. గత శనివారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. ఇంటి నుండి దుర్వాసన రావడంతో చుట్టుపక్కల గృహాల వారు గమనించగా ఉరి వేసుకుని మృతి చెంది ఉండడం గమనించారు. దాంతో పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ విజయ్ శ్రీనివాస్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి అనుమానితుల ఇతని వైపు పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

భూమి కొనుగోలును అమలు చేయాలి

ప్రజాశక్తి-కావలి

దళిత, గిరిజన మహిళలకు భూమి కొనుగోలు పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వ భూముల్లో అక్రమంగా గ్రావెల్ ఎత్తిన మహేష్ నాయుడును అరెస్టు చేయాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. సోమవారం ఆర్‌డిఒ కార్యాలయం వద్దదళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఆర్‌డిఒ శీనానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.మల్లి ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నప్పుడు భూమి కొనుగోలు పథకం కింద 500 ఎకరాలు పేద దళితులకు పంపిణీ చేశారని తెలిపారు. ఇన్నోవా కార్లు 50, ఆటోలు 10, ట్రాక్టర్లు 50, వరికోత మిషన్‌లు 20, జెసిబిలు 20దళిత యువతకు పంపిణీ చేశారని తెలిపారు. జగనన్న ఒక్క పథకం కూడా లేకుండా ఎస్‌సి, ఎస్‌టి కార్పొరేషన్లను మూసివేశారని తెలిపారు. నెల్లూరు జిల్లాలో కావలి డివిజన్లో ప్రభుత్వ భూములు విస్తారంగా ఉన్నాయన్నారు. విస్తారంగా ఉన్న ప్రభుత్వ భూములను భూమిలేని నిరుపేద దళిత, గిరిజనులకు గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఐదో విడత భూ పంపిణీ సిద్ధంగా ఉంచిన భూముల్లో గ్రావెల్ తవ్వి, కోట్ల రూపాయలు సంపాదించుకుంటున్నారన్నారు. ఇదంతా అధికార పార్టీ అండతో జరిగిందని తెలియజేశారు. కెకె గుంటలో 150 ఎకరాలు దామవరంలో 50 ఎకరాలు, తిప్ప పెట్రోల్ బంకు వెనుక 50 ఎకరాలు, తిప్ప పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న 50 ఎకరాలు, తిప్ప స్కూల్ ఆవరణంలో ఉన్న 40ఎకరాలు, ఆములూరులో 250ఎకరాలు గ్రద్దగుంటలో 25ఎకరాలు, రుద్రకోటలో 150ఎకరాలు ఈ విధంగా కావలి డివిజన్లో 1000 ఎకరాలు పేదలకు భూపంపిణీ కేటాయించిన భూమిని సర్వనాశనం చేసి, 70 అడుగులకు పైగా గ్రావెల్ తవ్వి భూములు పనికిరాకుండా చేశారని తెలియజేశారు. ఇప్పటికైనా ఈ రెండు నెలల్లో అయినా భూమి కొనుగోలు పథకాన్ని చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన విధంగా ప్రభుత్వం భూమిలేని నిరుపేదలైన దళిత గిరిజన మహిళకు భూమి కొనుగోలు పథకం అమలు చేయాలని కోరారు. ఇప్పటికీ గ్రావెల్ ఎత్తుతున్న వారిపై పిడిఎఫ్ పెట్టాలని, ప్రభుత్వ భూములు సర్వనాశనం చేసిన అధికార పార్టీ వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో 'భీమ్‌ఆర్మీ' రాష్ట్ర నాయకులు పొంగులూరి ప్రసాదు, గడ్డం ప్రసన్నమ్మ, చౌటూరి వెంకటరత్నం, ముక్కు మోహన్ రావు, తాళ్ళపాలెం విజయమ్మ లక్ష్మయ్య, జరుగుమల్లి విజయరత్నం, తుపాకుల వెంకటరత్నం, ఎస్ జ్యోతి, కాకాని వెంకయ్య, ఆంజనేయులు, ముక్కు మోహన్ రావు, ప్రసాద్ బాబు, కోవూరు బాబు, మద్దెల విజయమ్మ, తదితరులు పాల్గొన్నారు.



నిరసన చేపడుతున్న నాయకులు

పెంచిన కరెంట్ ఛార్జీలు తగ్గించాలి

ప్రజాశక్తి-కావలి రూరల్

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కరెంటు ఛార్జీలను తగ్గించాలని కోరుతూ సోమవారం సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్‌డిఒ శీనా నాయక్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రూరల్ ఇన్‌ఛార్జి టి మాల్యాద్రి మాట్లాడుతూ కరెంట్ ఛార్జీల యూనిట్ ధర ఈ మధ్య భారీగా పెంచారని, అసలు ఛార్జీల కంటే కొసరఛార్జీల బిల్లులు ఎక్కువగా బనాయిస్తున్నారని విమర్శించారు. సామాన్యులపై అధిక భారాలు మోపుతున్న ఫిక్సిడ్ ఛార్జీలు, కస్టమర్ ఛార్జీలు, ట్రూ అప్ ఛార్జీలు, ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరుతో అధికంగా మామూలుగా కరెంటు వాడుకునే దానికన్నా బిల్లులు రెట్టింపు వస్తున్నాయని తెలిపారు. మామూలుగా రూ.200 వచ్చే బిల్లు రూ.400, రూ.300 వచ్చే బిల్లు రూ.600 వస్తుందని తెలిపారు. ఇది నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన విద్యుత్ సంస్కరణలో భాగంగా మొట్టమొదట రాష్ట్ర ప్రభుత్వం అమలుకు పూనుకుంటుందని దుయ్యబట్టారు. కొత్తకొత్త పేర్లతో, పద్ధతులతో వినియోగదారులపై తీవ్ర భారాలు మోపుతున్నారన్నారు. దానికి తోడు స్మార్ట్ మీటర్లు పేరుతో ఇంటికి నెలకు రూ.120 చొప్పున 10 సంవత్సరాలు పాటు అదనంగా విధిస్తున్నారన్నారు. మీటరు నిర్వహణ ఖర్చులకు అదనపు ఛార్జీలు వస్తువులు చేస్తున్నారని తెలిపారు. సెల్‌ఫోన్‌కు ఎలా రీఛార్జ్ చేసుకుంటామో అలాగే కరెంటును రీఛార్జ్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కరెంటు ఛార్జీలు పెంచే విధానాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో టి.మాల్యాద్రి, సిపిఎం నాయకులు వేముల సీతా రామయ్య, ఎం.రామకృష్ణయ్య, తదితరులున్నారు.



ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు



రైతులకు ఎరువులు పంపిణీ

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లి పొగాకు బోర్డులో 2023-24 పంటకాలానికి ఎరువుల కోసం ఇండెంట్ ఇచ్చిన రైతులకు డిసిఎంసి నెల్లూరు ద్వారా కాఫ్ కమిటీ ఆధ్వర్యంలో వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ ఎరువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి కాఫ్ కమిటీ ద్వారా పొగాకు రైతులకు ఎరువులు సరఫరా చేయడం జరుగుతుందని, ఎరువులు బయట మార్కెట్ కన్నా తక్కువ ధరలకు సరైన సమయానికి ఎరువులను అందిస్తున్నామన్నారు. పొగాకు పంటకు సిటీ ఆర్ఐ సిఫారసు ప్రకారం ఒక బ్యారెన్‌కు అమ్మోనియం సల్ఫేట్ 11 బస్తాలు, డిఎపి 4 బస్తాలు, సల్ఫేట్ ఆఫ్ పొటాష్ 7 బస్తాలు సరఫరా చేశామన్నారు. రైతులు పొగాకును పొగాకు బోర్డు అనుమతి ఇచ్చిన మేరకే పండించాలని తెలిపారు. పొగాకు పంట ఎక్కువైతే డిమాండ్ తగ్గి సరైన ధరలు లేకపోవడం వల్ల నష్టాలు వచ్చే అవకాశం ఉందన్నారు. రైతులు విస్తీర్ణం తగ్గించి దిగుబడి పెంచాలని, అలాగే మంచి నాణ్యత గల పొగాకు పండించాలని సూచించారు. కార్యక్రమంలో కాఫ్ కమిటీ సభ్యులు ఆరికట్ల జనార్ధన్, డిసిఎంఎస్ అధికారి సుధాకర్, పొగాకు బోర్డ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వేగవంతంగా ఇళ్ల నిర్మాణాలు

ప్రజాశక్తి-వరికుంటపాడు



మండలంలోని హుస్సేన్‌నగర్ లో జగనన్న లేఅవుట్‌లో లబ్ధిదారులకు మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని జెసిఎస్ కన్వీనర్ దారపునేని చెన్నారాయుడు తెలిపారు. గ్రామంలో 12 ఇళ్లు మంజూరు కాగా ఇప్పటికే 10 వివిధ దశలలో నిర్మాణంలో ఉన్నాయన్నారు. మిగిలిన రెండు కూడా త్వరలో నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. కాలనీలో మౌలిక వసతులలో భాగంగా విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలని పలుమార్లు అధికారులకు తెలుపుకున్నామన్నారు. అధికారులు స్పందించి విద్యుత్ సౌకర్యం కల్పిస్తే లేఅవుట్‌లోనే అన్ని ఇళ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి, లబ్ధిదారులు నివాసం ఉండడంతో పాటు వారికి ఎటువంటి అసవ్యకరం కలగకుండా కల్పిస్తామన్నారు. మండలంలోని తమ గ్రామంలోని జగనన్న లేఅవుట్లను త్వరితిగతిన పూర్తిచేసి ప్రథమ స్థానంలో నిలుస్తామని ఆయన తెలిపారు. జగనన్న ఏర్పాటు చేసిన లేఅవుట్ ఒక మోడల్ కాలనీగా నిలిచిపోతుందన్నారు.

జగన్‌మోహన్‌రెడ్డి గెలుపే ధ్యేయం

ప్రజాశక్తి-ఉదయగిరి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గెలుపునకు మరిన్ని సంక్షేమపథకాల అమలుకు ప్రతిఒక్కరి దీవెనలు ఆదరాభిమానాలు కావాలని ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని కొండాయపాలెం పంచాయతీలోని మండల కన్వీనర్ సిఎం ఓబుల్‌రెడ్డి సమక్షంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విస్తృత పర్యటన చేపట్టారు. మాసాయిపేట బిసి కాలనీ, వీరారెడ్డిపల్లి ఎస్‌సి కాలనీల్లో ఆయనకు మహిళలు మంగళ హారతులు పూల స్వాగతాలు బాణా సంచాల అనంతరం తప్పెట్లతో గడపగడపకు ఆయన తిరుగుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పలుచోట్ల గ్రామస్తులు పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా తక్షణమే పరిశీలించాలని తహశీల్దార్ సానా శ్రీనివాసులు రెడ్డికి సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందని తెలిపారు. 2024లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవడాన్ని ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. మరిన్ని సంక్షేమ పథకాలకు రాజకీయాలకు అతీతంగా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం జగన్ ప్రభుత్వం అని అన్నారు. తెల్లవారకముందే పెన్షన్లను అందిస్తూ గ్రామంలో ప్రతి సమస్యను సచివాలయాల ద్వారా వెంటనే పరిష్కరిస్తూ వలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను ఎవరి ప్రమేయం అవినీతికి తావు లేకుండా అందిస్తూ రాష్ట్ర ప్రజల మన్నులు పొందిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి మల్లికార్జున, పంచాయతీ కార్యదర్శి నాగూర్‌బీ, జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, సీనియర్ నాయకులు శ్రీనివా సులు రెడ్డి, మాజీ మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి, ఎంపిటిసి సుభహాన్, మండల కోఆప్షన్ సభ్యులు సుభాని, వైసిపి జిల్లా నాయకులు గోగుల వెంగళరెడ్డి, ఎస్‌సిసెల్ నాయకులు గడ్డం హజరత్తయ్య, ఇత్తడి రమణయ్య, కన్నెమరకల పెంచలయ్య, సురేష్, గురవయ్య, రియాజ్, వైసిపి నాయ కులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మేనిఫెస్టోను అందజేస్తున్న రాజగోపాల్‌రెడ్డి

'తిరుమూరు' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కోవూరు



మండల పరిధిలోని పోతి రెడ్డి పాలెం గ్రామానికి చెందిన టిడీపీ నేత ప్రజాభిమాని, అభివృద్ధి ప్రదాత తిరుమూరు అశోక్ రెడ్డికి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం ఆయన నివాసంలో 20కిలోల కేక్ కట్ చేసి ఆయన్ని గజమాలతో అభిమానులు సత్కరించారు, ఈ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రక్తాన్ని పలువురు దానం చేశారు. వారికి బ్లడ్ బ్యాంక్ రెడ్ క్రాస్ సంస్థ సర్టిఫికెట్‌లను అశోక్ రెడ్డి అందజేశారు. అశోక్ రెడ్డి సతీమణి వాణి గతంలో పంచాయతీ సర్పంచ్ గా పని చేసి భర్త అండతో గ్రామాభివృద్ధి చేపట్టింది, పార్టీలకు అతీతంగా జన్మదిన వేడుకలకు వార్డ్ మెంబర్స్ కూడా రావడం విశేషం. గ్రామంలో ఎవరికి ఆపద వచ్చిన వెంటనే స్పందించే తత్వం ఉన్న అశోక్ రెడ్డికి అభిమాన వర్గాలు వెల్లువ అని చెప్పొచ్చు. ఈ నేపథ్యంలో అన్నదానం కార్యక్రమం కూడా భారీ ఎత్తున చేపట్టారు.కార్యక్రమంలో ఎంపిటిసి యుద్ధలపూడి నాగరాజు, మాజీ సర్పంచ్ ఎంగి రేకుల కష్ణ ప్రసాద్, తిరుమూరు రవీంద్ర రెడ్డి, జీవీ నాగరాజు, కొల్లా మధు రెడ్డి, ఆది శేషా రెడ్డి, వహిద్, మాజీ కో ఆప్షన్ సభ్యులు జహంగీర్, అశోక్ రెడ్డి సేవా సమితి, మొత్తం పై 33యూనిట్లు రక్తాన్ని సేకరించారని తెలిపారు.


కృష్ణారావుకు పలువురు నివాళులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

నెల్లూరులోని డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరిగే మెడికల్ క్యాంపులో ప్రధాన పాత్ర పోషిస్తున్న రిటైర్డ్ లెక్చరర్ కృష్ణారావు సోమవారం ఉదయం అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు. కృష్ణారావుకి ఆత్మకూరు జనవిజ్ఞానవేదిక మండల శాఖ ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. కృష్ణారావు స్వగ్రామం నెల్లూరు ఎసినగర్ జువాలజీ చదివి ప్రకాశం జిల్లా కనిగిరి కళాశాలలో ఎంఎస్‌సి జువాలజీ పదవారు మనుబోలు మండలం సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పనిచేశారు. ప్రకాశం జిల్లా కనిగిరిలో ఎంఎస్‌సి బయాలజీ లెక్చరర్‌గా పనిచేశారు. అక్కడి నుండి నెల్లూరు కెవిఎస్‌కి బదిలీ అయ్యారు. 2010లో ఉద్యోగ విరమణ పొందారు. 2014 నుండి డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం వారి సహకారంతో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపులలో ఫార్మసిస్ట్‌గా పని చేస్తూ ఉన్నారు. ఆత్మకూరులో నిర్వహించిన 10 మెడికల్ క్యాంపులో పాల్గొన్నారు. కృష్ణారావు అక్కడికి వచ్చిన పేషెంట్లను ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ వారితో ఎంతో వినయంగా నడుచుకుంటూ వారికి కావలసిన మందులు అందజేసి వారి హృదయాలను చూరగొన్నారు. ఆయన ఎంతో మృదుస్వభావి ఆయన పలువురు ఆయన మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయనకు ఇద్దరు పిల్లలు. కూతురు లండన్‌లో ఉంటుంది. అబ్బాయి సెంట్రల్ స్కూల్లో లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన మృతికి ఆత్మకూరు జన విజ్ఞాన వేదిక మండల శాఖ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జెవివి సీనియర్ నాయకులు లక్కు కృష్ణ ప్రసాద్, గౌరవ అధ్యక్షులు సంధాని, జిల్లా బాధ్యులు హరికృష్ణ, మండల కార్యదర్శి మురళి, మండల అధ్యక్షులు ఒంటేరు మల్లికార్జున పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థినికి ప్రతిభ అవార్డు

ప్రజాశక్తి-బిట్రగుంట



బోగోలు మండలం విశ్వనాథరావు పేట పంచాయతీ రామ స్వామి పాలెం చెందిన పర్వతనేని వాసు నాయుడు - వాణి కుమార్తె పర్వతనేని శ్రీమౌనిలకు బిఇ ఎలక్ట్రానిక్స్ ఇంజనీ రింగ్‌లో ఫైనలియర్‌లో 92.21 పర్సంటేజ్‌తో కాలేజీ టాపర్‌గా వచ్చిన సందర్భంగా ఆమెకు ప్రతిభ అవార్డు, ప్రశంసా పత్రాన్ని కోయంబత్తూర్‌లోని హిందూస్థాన్ అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం అందజేశారు. ఈ సందర్భంగా పర్వతనేని మౌనిలను విశ్వనాథరావుపేట సర్పంచ్ గండూరి మంజుల అభినందించి మాట్లాడారు. శ్రీమౌనిల వారి తండ్రి కష్టాన్ని గుర్తించి కష్టపడి చదివి కాలేజీకి ఆధ్యాపకులకు, ఊరికి, తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకొచ్చిందన్నారు. ఆమెను ప్రతిఒక్క విద్యార్థిని, విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని తల్లిదండ్రులు వారిపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భం గా వారి తల్లిదండ్రులు మాట్లాడుతూ కాలేజీకి ఫస్ట్ రావడం ఎంతో ఆనందంగా ఉందని తాము చేస్తున్న కష్టం చూసి మౌనిక టాపర్‌గా నిలిచిందని తెలిపారు.

మాలేపాటిని అడ్డుకున్న పోలీసులు

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడును 1వ పట్టణ పోలీసులు రాజమండ్రికి వెళ్లకుండా అడ్డుకున్నారు. జైలులో ఉన్న చంద్రబాబు నాయుడును ములాఖత్ అయ్యేందుకు జిల్లా నాయకత్వంతో కలిసి వెళ్లబోతున్న సుబ్బానాయుడును సోమవారం సాయంత్రం కావలి పార్టీ కార్యాలయం వద్ద పోలీసులు అడ్డుకున్నారు. ఇందుకు మాలేపాటి స్పందించి జగనాసుర ప్రభుత్వంలో ఇంటి నుండి బయటకు వెళ్లే స్వేచ్ఛను కోల్పోయామని వ్యాఖ్యానించారు. ఇటువంటి చేష్టలకే ప్రజలు వైసిపిపై విసుగు చెంది ఉన్నారని, రాబోయే రోజుల్లో వైసిపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని మాలేపాటి ఆగ్రహం వ్యాఖ్యానించారు.

ఫారుఖ్ అలీకి సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి : జాతీయ రక్తదాతల దినోత్సవం సందర్భంగా అత్యధికంగా బ్లడ్ సేకరించిన గాజుల ఫారుఖ్ అలీని నెల్లూరు రెడ్‌క్రాస్ సన్మానించింది. సోమవారం నెల్లూరు రెడ్‌క్రాస్ సమావేశం మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఉదయగిరి ఇండియన్ రెడ్‌క్రాస్ ఛైర్మన్ షేక్ గాజుల ఫారుఖ్ అలీ, జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సంవత్సరంలో ఉదయగిరి ప్రాంతంలో అత్యధికంగా బెండ్ డొనేషన్ క్యాంపులు ఏర్పాటు చేసి, 200 యూనిట్స్ బ్లెడ్ సేకరించిన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఉదయగిరి సబ్ బ్రాంచ్ ఛైర్మన్ షేక్ గాజుల ఫారుఖ్ అలీని నెల్లూరు జిల్లా రెడ్ క్రాస్ ఛైర్మన్ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి మేనేజింగ్ కమిటీ అభినందించి ఘనంగా సన్మానించారు.



బిజ్జంపల్లిలో కాలంచెల్లిన విద్యుత్ స్తంభాలు

ప్రజాశక్తి-ఉదయగిరి :



కాలం చెల్లిన విద్యుత్ స్తంభాలతో బిజ్జంపల్లికి ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల పరిధిలోని బిజ్జంపల్లి బిసి కాలనీలో 30ఏళ్ల నాటి కాలం చెల్లిన విద్యుత్ స్తంభాలతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న ప్రాణభయంతో గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు ఎప్పుడు పడిపోయే దశలో ఉన్నాయని గ్రామంలో కాలనీలు కట్టిన క్షణం నుండి నేటి వరకు శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాలు ప్రాణ గుప్పెట్లో నిద్రలేని రాత్రులు గడుపుతున్నట్లు వారు తెలిపారు. ఇంత ప్రమాద భరితంలో ఉన్న కరెంటు స్తంభాలను సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి వెంటనే నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి గ్రామస్తుల పొంచి ఉన్న విద్యుత్ స్తంభాల ప్రమాదం నుండి రక్షణ కల్పించాలని గ్రామస్తులు కోరారు.

రెడ్‌క్రాస్‌కు బస్సు విరాళం

ప్రజాశక్తి-నెల్లూరు



రెడ్‌క్రాస్ స్టాస్టిక్ సెంటర్‌కు నెల్లూరు ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి విరాళంగా అందజేసిన స్కూల్ బస్సును సోమవారం రెడ్‌క్రాస్ ఛైర్మెన్, ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అందుకున్నారు. నెల్లూరు మినీ బైపాస్ రోడ్డు రామ్మూర్తి నగర్‌లో నెల్లూరు ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి నివాసంలో ఆయన దాతృత్వంతో రెడ్‌క్రాస్ స్టాస్టిక్ సెంటర్‌కు స్కూల్ బస్సును విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ ఛైర్మన్ ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అడిగిన వెంటనే ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి రూ.20 లక్షలు తన సొంత నిధులు వెచ్చించి స్టాస్టిక్ సెంటర్ మానసిక వికాలాంగ చిన్నారుల కోసం స్కూల్ బస్సును అందజేయడం సంతోషకరమని తెలిపారు. ఆదాల ప్రభాకర్ రెడ్డి తమ సేవాగుణంతో ఎంతోమంది నిరుపేదలు, విద్యార్థులకు సహాయం చేస్తూ వారందరికీ చేయూతనందిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో విజయ డెయిరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, రెడ్‌క్రాస్ ఎంసి సభ్యులు దాసరి రాజేంద్రప్రసాద్, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

పలుచోట్ల 'జగనన్న ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని చినమాచనూరు సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సోమవారం సర్పంచ్ కటకం నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ గోపినాథ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు రక్షణ కవచం లాంటిదన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఫ్యామిలీ డాక్టర్ విధానంతో వైద్యసేవలను ప్రజల ముంగిటకే చేర్చారన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ సుబ్బిరెడ్డి, మండల సీనియర్ నాయకులు గంగవరపు శ్రీనివాసులు నాయుడు, సచివాలయ కన్వీనర్ గుంటుపల్లి రమేష్‌నాయుడు, ఒంగోలు శ్రీనివాసులు రెడ్డి, నందవరం సర్పంచ్ రామ్మోహన్, వెసిపి నాయకులు ఇండేలా శ్రీనివాసులురెడ్డి, తహశీల్దార్ ఆనందరావు, పెగళ్లపాడు సర్పంచ్ శ్రీనివాసులు యాదవ్, జనార్ధన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి టౌన్ పాతఊరు అరటి తోట రాజీవ్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో సోమవారం 7, 9వార్డుల్లో నిర్వహించిన "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి ఆయన సతీమణి ఆదిలక్ష్మి, కుమారుడు బాల సాకేత్ రెడ్డి, కోడలు మహిమ పాల్గొన్నారు. అనంతరం వారి చేతుల మీదుగా బాలింతలకు పౌష్టికాహారం అందజేశారు. కావలి టౌన్ ప్రజలు పలు సమస్యలను ఎంఎల్ఎ దృష్టికి తీసుకొచ్చారు. కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి వీలైనంత త్వరగా పరిష్కారమయ్యేలాగా చూడాలని అధికారులను ఆదేశించారు. అలాగే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వందల మంది ప్రజలు, స్పెషలిస్ట్ డాక్టర్లు వైద్యం అందించి మందులు ఇస్తున్నారని తెలిపారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలంలోని ఏనుగులబావి పంచాయతీలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎంపిడిఒ వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, సర్పంచ్, వైద్యులు, అధికారులు, గ్రామస్తులు, వలంటీర్లు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సంపూర్ణ వైద్యం అందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ బి.నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరు పురపాలక పరిధిలోని ఇరిగేషన్ సచివాలయం ఆధ్వర్యంలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ప్రాంగణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఐసిడిఎస్ ద్వారా ఏర్పాటు చేసిన పౌష్టికాహారాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కొప్పోలు రమాదేవి, చెరుకూరు కామాక్షయ్య నాయుడు, కోడూరు కౌసల్యమ్మ, రాజశేఖర్, శివకోటారెడ్డి, పార్టీ నాయకులు కేత రవి, సయ్యద్ జమీర్ తదితరులున్నారు.

నేడు అన్నవరంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి-జలదంకి : మండలంలోని అన్నవరం గ్రామ సచివాలయం వద్ద మంగళవారం జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ శ్రీధర్ బాబు తెలిపారు. ఆశా వర్కర్లు, వలంటీర్లు, ఎఎన్ఎంలు జరిగిన 20 రోజులుగా ఇంటింట సర్వే నిర్వహించి అనారోగ్య సమస్యలతో ఉన్న వారిని గుర్తించి వారికి టోకన్లు అందజేస్తారన్నారు. ఈ సర్వే సమయంలో గ్రామాలలో లేకుండా ఉండి, గ్రామానికి వచ్చిన సిటిజెన్లు ఎవరికైనా అనారోగ్య సమస్యలు ఉంటే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి వచ్చి స్పెషలిస్టులతో వైద్యసేవలు పొందవచ్చన్నారు.

In The Court of the III Addl. District Judge : Nellore

E.P. No. 689 / 2022

A.R.C.No.MFIL/KR/48/2019

M/s. Mahaveer Finance Ltd., having its Reg. Office at K.G. Plaza, 41-44, T8/T9, 3rd Floor, G.P. Road, Chennai-600002, Rep by its Authorized Person Cum Branch Manager, **S.Ananda Kumar** - Award-Holder

Vs

1. Gunji Mallikarjuna
2. Bellamkonda Venkateswarlu
3. Rathnamma - J.Drs

వేలం ప్రకటన

పై నెంబరున అవార్డు హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు 1వ జె.డి.ఆర్. తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **తే30-10-2023దిన ఉదయం 10.30 గం॥ల నుండి సాయంత్రం 5 గంటల** లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాట దారులు ఎవ్వరైనా వేలంపాటలో పాల్గొని పాటపాడుకొనవచ్చును.

SCHEDULE

Nellore Registration District-Nellore Sub Registration-Nellore Mandal-South Mopur Village-Khatha No.573-Wet Land in Survey No.425-2, total extent of Ac.1-22 cents of land within the following boundaries: **East:** Land in Survey No.462, **South:** Land in Survey No.426, **West:** Land in Survey No.426, **North:** Land in Survey Nos.423, 424. with all easementary rights.

DHR Value of Rs.1,25,000/-
Amin Value of Rs.2,00,000/-
Market Value of Rs.6,03,900/-

వి.జయరామారావు, బి.ఎ., బి.ఎల్.,
డి.ఎస్.వి.రామకృష్ణ కుమార్, బి.కాం., బి.ఎల్.,
అవార్డు హోల్డర్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

CHANGE OF NAME

I, YALLANTI BHASKAR RAO (Old Name) son of YALLANTI CHENCHAIAH resident of Flat No. 403, K R S Gold Homes, Pullareddy Nagar, KAVALI Town, SPSR Nellore Dist. A.P. hereby declare that I have changed my name as **YALLANTI BHASKARA RAO (New Name)** hereafter call all purpose in future.

Before The I Addl. Motor Accidents Claims Tribunal : Nellore

M.V.O.P.No. 351 / 2022

Dunna Johnson - Claimant

Vs

1. Rehana Kouser.Sd., and 2 Others - Respondents

Notice

To,
R1. Rehana Kouser.Sd.,
W/o **Yesdani Basha,**
Door No.21-4-48,
Near Water Tank, Janda Street,
Kavali Town, SPSR Nellore District.

పై నెంబరున క్లయిమెంట్ మీపై నష్టపరిహారము కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే20-10-2023** దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదారోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

పి.శ్రీనివాసులు, ఎం.ఎ., ఎం.ఎల్.,
క్లయిమెంట్ తరపు అడ్వకేట్, కావలి.